ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...

మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

5 PM

తెలుగు డైలీ

మంగళవారం 22, సెప్టెంబర్, 2026

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

https://epaper.prajavaani.net

## ఏపీ పట్టణాలకు కొత్త కళ.. రూ.11,359 కోట్ల భారీ
# అభివృద్ధి పనులకు శ్రీకారం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణాల రూపురేఖలను సమూలంగా మార్చే లక్ష్యంతో ప్రభు త్వం ఒక బృహత్తర కార్యక్రమానికి నేడు శ్రీకా రం చుట్టనుంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం) విధానంలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తన సొంత నియోజక వర్గమైన కుప్పం నుంచి లాంఛనంగా ప్రారంభి ంచనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం లోని 26 జిల్లాల్లోని 106 నియోజకవర్గాల పరిధిలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో ఏకకాలంలో పనులు మొదలు కానున్నాయి. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.7,469 కోట్లు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలో ప్రత్యేకంగా రూ.3,890 కోట్ల విలువైన పనులను చేపట్టనున్నారు. ఈ నిధులతో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిం చారు. ఇందులో భాగంగా రోడ్ల నిర్మాణానికి రూ.4,656 కోట్లు, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటుకు రూ.88 కోట్లు, కొత్త స్ట్రీట్ లైటింగ్ కోసం రూ.247 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.509 కోట్లు కేటాయించారు. ఈ కార్యక్రమం పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల మేర స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తాయి. పట్టణ స్థానిక సంస్థలపై ఒకేసారి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పనులను హెచ్‌ఏఎం పద్ధతిలో అమలు చేస్తోంది. ఈ విధానంలో కాంట్రాక్టర్లు తమ సొంత నిధులతో పనులు పూర్తిచేయగా, ప్రభుత్వం వారికి వార్షిక వాయిదాల రూపంలో చెల్లింపులు చేస్తుంది. కుప్పంలో పనులు ప్రారంభించిన తర్వాత సీఎం చంద్రబాబు, వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, మునిసిపల్ శాఖ అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీనీవా కాలువను సందర్శించి కృష్ణా జలాలకు సీఎం జలహారతి ఇవ్వనున్నారు. అనంతరం ఈసీ పౌల్ట్రీ షెడ్ కార్యక్రమం కింద ఎంపికైన కొందరు లబ్ధిదారులతో ముచ్చటించి, మధ్యాహ్నం పార్టీ కేడర్‌తో జరిగే సమావేశంలో పాల్గొననున్నారు.

## ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక సోదాలు

- హైదరాబాద్‌లోని పాతబస్తీ దక్షిణ మండలం రవాణాశాఖ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక సోదాలు నిర్వహించింది.




**బండ్లగూడ:** పాతబస్తీ బండ్లగూడలోని దక్షిణ మండలం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేయడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆర్టీఏ కార్యాలయానికి చెందిన కానిస్టేబుల్ అరుణ్ కరెన్సీ నోట్లు లెక్కిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యి ంది. దీనిపై వార్తా కథనాలు రావడంతో సోమవారం ఉదయం నుంచి ఆర్టీఏ కార్యాలయంలో అధికారులు, సిబ్బందిలో ఆందోళన నెలకొంది. జాయింట్ ట్రాన్స్?పోర్టు కమిషనర్ కార్యాలయానికి వస్తున్నారని సమాచారం వచ్చింది. అంతలోనే ఆర్టీవో రామచందర్, ఇన్‌స్పెక్టర్ భీమ్‌సింగ్, కానిస్టేబుల్ అరుణ్ జేటీసీ కార్యాలయానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. అంతకుముందే విజిలెన్స్ అధికారులు గోప్యంగా కార్యాలయాన్ని, పరిసరాలను పరిశీలించి వెళ్లారు. ఏసీబీ అధికారులు ఆర్టీఏ కార్యాలయాన్ని దిగ్బంధనం చేశారు. వచ్చీ రావడంతోనే ప్రధాన గేటును మూసివేశారు. కొందరు ఏజెంట్లు, వారి సహాయకులు పరుగులు పెట్టారు.

## సీఎం రేవంత్ చేతకానితనం వల్లే ఆదిలాబాద్
# రిమ్స్ ప్రమాదం



**ఆదిలాబాద్ జిల్లా:** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెంద డం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో మరో 23 మంది చిన్నారులు గాయపడ్డారని, వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని రేవంత్ రెడ్డి పూర్తిగా విధ్వంసం చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఈ సంఘటనకు ఆయనే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు జిల్లా స్థాయి బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారని తెలిపారు. అయినా మొద్దు నిద్ర వీడని రేవంత్ సర్కార్‌లో కనీస చలనం కనిపించలేదన్నారు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచ ేసుకుందని కేటీఆర్ ఆగ్రహించారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను వెంటనే నిపుణులతో తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రేవంత్ సర్కార్ చేతకానితనం వల్ల పిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రతి కుటుంబానికీ రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఘోర ప్రమాదంపై
# రేవంత్ దిగ్భ్రాంతి

- ఆసుపత్రిలో ఏసీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి
- అత్యంత బాధాకరమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశం



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ వార్డులో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారాన్ని వ్యక్తం చేశారు. ఏసీలో చోటుచేసుకున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడు సంభవించి వార్డులో ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో చికిత్స పొందుతున్న ఇద్దరు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృ ష్టకరం, బాధాకరమని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మర ణించిన చిన్నారుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటన తీవ్రత తెలిసిన వెంటనే ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి... ప్రమాదంలో గాయపడిన, దట్టమైన పొగవల్ల ఊపిరాడక అస్వస్థతకు గురైన మిగిలిన పసికందులకు అత్యున్నత స్థాయి అత్యవసర వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర సాంకేతిక విచారణ జరిపి తక్షణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ఇటువంటి అగ్నిప్రమాదాలు పునరా వృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించి భద్రతా చర్యలను తక్షణమే పటిష్టం చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

## బెస్ట్ కార్పొరేషన్‌గా నల్లగొండను
# తీర్చిదిద్దుతాం



**నీలగిరి, సెప్టెంబర్ 22 :** నల్లగొండ కార్పొరేషన్‌లో అన్ని సౌకర్యాలు కల్పించి స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే కాక బెస్ట్ కార్పొరేషన్ అవార్డు కూడా అందుకుంటామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళ వారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ని తన క్యాంపు కార్యాలయం ఇందిరాభవన్ వద్ద నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిశు భ్రతకు సంబంధించి కోటి 1 లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు వెట్టింగ్ మెషిన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల నల్లగొండ కార్పొరేషన్ స్వచ్ఛ అవార్డు అందుకుందని, నూతనంగా ఏర్పాటైన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలకు అన్ని రకాల సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యంగా 24 గంటలు తాగునీరు అందించేందుకు రూ.83 కోట్లతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం.. అగ్నిప్రమాదంలో
# ఇద్దరు పసికందుల మృతి

- ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం
- ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు చెలరేగి ఇద్దరు శిశువుల మృతి
- 28 మంది చిన్నారులను సురక్షితంగా కాపాడిన సిబ్బంది
- షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి, విచారణకు ఆదేశం



**ఆదిలాబాద్:** తెలంగాణలోని ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో సోమవారం అర్ధరాత్రి ఘోర విషాదం చోటుచే సుకుంది. ఆసుపత్రిలోని స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో అగ్ని ప్రమాదం జరగడంతో ఇద్దరు నవజాత శిశు వులు మరణిం చారు. అప్రమత్తమైన సిబ్బంది వార్డులోని మరో 28 మంది చిన్నారులను సురక్షి తంగా బయటకు తరలించడంతో పెను ప్రమా దం తప్పింది. సోమవారం రాత్రి సుమారు 11:50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎయిర్ కండిషనర్ (ఏసీ)లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నా రు. కొద్దిసేపట్లోనే వార్డు మొత్తం దట్టమైన పొగ, అగ్నికీలలతో నిండిపోయింది. అయితే, ప్రమా దానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియ రాలేదని, దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

## జూరాల సందర్శనకు వెళ్తున్న
# రాంచందర్‌రావు అరెస్ట్

జూరాల నుంచి నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జూరాల సందర్శనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ప్రాజెక్టు వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అరెస్టు చేయడంతో గొడవ మరింత ముది రింది. రాంచందర్‌రావు అరెస్టుకు నిరసనగా కాషాయం కార్యకర్తలు జడ్చర్ల జాతీయ రహ దారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రైతుల క్షేమం కోసం పాటుపడుతున్న తమను అరెస్టు చేయడాన్ని రాంచందర్ రావు, నేతలు తప్పుబట్టారు. అరెస్టుతో తమ లక్ష్యం ఆగదని పేర్కొన్నారు. పలువురు నేతల హౌస్ అరెస్టుఈ క్రమంలో బీజేపీ శ్రేణులను ఎక్కడికక్కడ పోలీ సులు అడ్డుకుంటున్నారు. ప్రాజెక్టును సందర్శిం చేందుకు వెళ్తున్న జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డిని పోలీసులు ఉదయం 6 గంటలకు వారి నివాసం వద్ద గృహ నిర్బంధం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకటరాములు, పార్టీ నేత వెంకటేశ్వర్ రెడ్డిని



జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులను పోలీసు లు హౌస్ అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే పర్యటనలను అడ్డుకోవడం సరికా దని పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్ర మాలుతనను గృహనిర్బంధం చేయడంపై డీకే స్నిగ్ధారెడ్డి పోలీసుల తీరును ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నీళు ఇవ్వరు నీళ్లు అడిగే వాళ్లను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే పంటలను దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేయాలని ఆమె కోరారు. ఎగువ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టుల్లో నీరు పుష్కలంగా ఉన్నాయని, అక్కడి నుంచి ఒక 5 టీఎంసీలు దిగువ జూరాలకు విడుదల చేసుకుంటే ఇక్కడున్న రైతులకు సాగునీరు అందించవచ్చని అన్నారు.

మంగళవారం 22, సెప్టెంబర్, 2026
మన ప్రజావాణి తెలుగు డైలీ
2

# అక్షిర జన్మదిన వేడుకల సందర్భంగా మహా అన్నదానం



**ప్రజావాణి కూసుమంచి -- సెప్టెంబర్ 22**
కూసుమంచి మండలం పెద్ద పోచారం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గాదె రామ్మోహన్ రెడ్డి, శ్రీమతి మీనాదేవి దంపతుల పెద్ద మనవరాలు గాదె అక్షిర 13వ జన్మదినం సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నప్పటికీ గత పది సంవత్సరాలుగా అక్షిర జన్మదినం సందర్భంగా పెద్ద పోచారం గ్రామంలో క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం అక్షిరకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, పాప , కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుగ్గిళ్ల 4వ వార్డులో ఘనంగా గణపతి స్వామివారి దీపారాధన

**బెజ్జంకి, సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామం 4వ వార్డులో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద సోమవారం దీపారాధన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధనలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుడినీ దర్శించుకుని ఆశీస్సులు పొందారు.



# సిద్ధిఖీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతం



**మన ప్రజావాణి ప్రతినిధి (సంగారెడ్డి సెప్టెంబర్ :22)**
సహకరించిన ప్రతి ఒక్కరికీ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కృతజ్ఞతలు సంగారెడ్డి: ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి హాజరై తమ విలువైన సమయాన్ని కేటాయించి సహకరించిన ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధిఖీ అన్న, ప్రదీప్ అన్న అందించిన సేవలను అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అన్న ప్రసాదం పూర్తయిన సమయంలో కూడా అదనంగా 25 కిలోల అన్నం వడ్డించి భక్తులందరికీ ప్రసాదం అందేలా కృషి చేసిన వారి సేవాభావాన్ని కొనియాడారు. అలాగే 54 రకాల ప్రసాదాలను భక్తిశ్రద్ధలతో తయారుచేసి అందించిన మహిళా సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి శ్రమ, భక్తి, సహకారంతో కార్యక్రమం మరింత ప్రత్యేకంగా నిలిచిందని పేర్కొన్నారు. శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు.

# బెజ్జంకి మండల ప్యాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్‌ను కలిసిన

**బెజ్జంకి మండల ఏకలవ్య యూత్ సంఘం నాయకులు**

**బెజ్జంకి, సెప్టెంబర్ 22 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో నూతనంగా ఏర్పాటైన ఏకలవ్య యూత్ సంఘం నాయకులు మంగళవారం మండల పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఒగ్గు దామోదర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సమస్యలపై పనిచేస్తూ,సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నరసయ్య, మండల టౌన్ ప్రెసిడెంట్ కత్తి రమేష్,బోనగిరి శ్రీనివాస్, ఏకలవ్య యూత్ సంఘం బెజ్జంకి మండల అధ్యక్షులు బండి సంపత్,ఉపాధ్యక్షులు కోనేటి తిరుపతి,ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాధికారి బండి రాజేశం, రైటర్‌గా కోనేటి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా బండి సంపత్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కట్ట రాజమౌళి,సభ్యులు భునాద్రి మహేందర్, బండి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముంబైలో తెలుగు సమాజ మిత్ర మండల్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**- ఆరురోజులు పాటు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన తెలుగు సమాజ మిత్ర మండలి**

**పలాస ప్రజావాణి ప్రతినిధి** తెలుగు సమాజ మిత్ర మండల్ ఆధ్వర్యంలో ముంబాయిలో ఘనంగా వినాయక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సెప్టెంబర్ 14న గణపతి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో స్థాపించి, గణేష్ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆరు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో పాటు చిన్నారులు, మహిళలు, యువత, పెద్దలు అందరూ ఉత్సాహంగా పాల్గొనేలా వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా కార్యక్రమంలో భాగంగా తొలి రోజు పాటలు, నృత్యాలు, కథ చెప్పడం, వివిధ కళా ప్రదర్శనలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో వైభవంగా నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు పలువురు తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. మరుసటి రోజు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే దీపారాధన కార్యక్రమాన్ని కూడా ఎంతో భక్తి వాతావరణంలో నిర్వహించారు. మరో రోజునా భజన కార్యక్రమం నిర్వహించి భక్తి గీతాలతో గణపతి బప్పాను



స్మరించుకున్నారు. భక్తులంతా కలిసి భజనల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అదేవిధంగా సత్యనారాయణ స్వామి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, అందరికీ ప్రసాద వితరణ చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఆనందంగా పాల్గొనేలా వివిధ రకాల ఆటల పోటీలు కూడా నిర్వహించారు. పిల్లలకు ప్రత్యేకంగా గేమ్స్ ఏర్పాటు చేయడంతో పాటు పెద్దలకు కూడా ఆసక్తికరమైన ఆటలను నిర్వహించి అందరినీ ఉత్సాహపరిచారు. ఆరు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రతి కార్యక్రమంలోనూ సమాజ సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలు, మహిళలు, యువత, పెద్దలు అందరూ కలిసిమెలిసి కార్యక్రమాల్లో పాల్గొనడంతో వేడుకలు మరింత సందడిగా, ఆనందోత్సాహాలతో సాగాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తి, ఐక్యత, సాంస్కృతిక వైభవం, ఆనందోత్సాహాలతో సాగిన ఈ గణేష్ ఉత్సవాలు తెలుగు సమాజ సభ్యులందరికీ ఒక మధురమైన అనుభూతిని అందించాయి. కోలాటాలు ఆడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలతో సందడి చేస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ విసర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దాచారంలో అమ్మ పేరిట మొక్క నాటి 'మాకే నామ్ ఎక్ పేడ్' కార్యక్రమం మొక్కల నాటకం

**- మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతబిసర్పంచ్ మానస రాజేందర్**

**బెజ్జంకి, సెప్టెంబర్ 22 (ప్రజావాణి)**
'మాకే నామ్ ఎక్ పేడ్' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామ సర్పంచ్ బైరా మానస రాజేందర్ ఆధ్వర్యంలో అమ్మ పేరిట మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాచారం ప్రభుత్వ పాఠశాల నుంచి దాచారం స్టేజ్ మీదుగా బెజ్జంకి వెళ్లే ప్రధాన రహదారి వరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెట్లు స్వచ్ఛమైన గాలి, నీడను అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు, భవిష్యత్ తరాలకు



ఆరోగ్యకరమైన పర్యావరణానికి దోహదపడతాయని తెలిపారు. "నేడు నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు జీవనాధారం. ప్రతి ఇంటి నుంచి ఒక మొక్క నాటి, దాన్ని బాధ్యతగా సంరక్షిస్తేనే మన గ్రామం పచ్చని గ్రామంగా మారుతుంది" అని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో చెట్ల సంరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్సు, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్‌ఎం నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, కార్యదర్శి సురేష్, ఉపాధి హామీ మేట్లు రమ, చెందయ్య, సతీష్, లింగం, రాజయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

**- సుమారు 300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.**
**- ప్రశాంతమైన, సంతోషకరమైన ఉత్సవాలతో ప్రజలకు ఇబ్బంది లేకుండా శోభాయాత్ర నిర్వహించుకోవాలి.**
**- డీజేలకు అనుమతి లేదు.. .నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**
**.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐపిఎస్.**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**
ములుగు జిల్లాలో గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఘూా గాతెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

815 గణేష్ విగ్రహాలకు ఆన్‌లైన్ నమోదు, జియో ట్యాగింగ్
జిల్లాలో మొత్తం 815 గణేష్ విగ్రహాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. దీని ద్వారా ప్రతి గణేష్ మండపం, విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతం, నిమజ్జనానికి సంబంధించిన వివరాలు పోలీసులకు ముందుగానే అందుబాటులో ఉండటంతో పాటు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. డీజేలకు అనుమతి లేదుగణేష్ శోభాయాత్రల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ఆర్డీఓ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో డీజేలను నిషేధించినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు భద్రతా చర్యలు
శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడంతో పాటు గణేష్ ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు, ఆర్గనైజర్లు, యువత, మత పెద్దలతో పలు శాంతి సమావేశాలు నిర్వహించి శాంతియుతంగా పండుగను నిర్వహించడంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు
గణేష్ నిమజ్జనం సందర్భంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అనుచిత, వివాదాస్పద పోస్టులు, వ్యాఖ్యలు చేయవద్దని ఎస్పీ సూచించారు. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా పోస్టులు చేయడం, వదంతులు ప్రచారం చేయడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శోభాయాత్ర, నిమజ్జనానికి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు
గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా జిల్లాలో సుమారు 300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులకు అనుగుణంగా వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.
నిమజ్జన సమయంలో ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు- పోలీసుల సూచనలు, ఎట్టి పరిస్థితుల్లోనూ మీరకూడదు. - విగ్రహంతో పాటు కనీసం నలుగురు పెద్దలు ఉండేలా చూసుకోవాలి.
- అనుమతి లేని ప్రాంతాల్లో ఎవరూ నీటిలోకి దిగకూడదు.
- చిన్నారులను చెరువు, నది వైపు ఒంటరిగా పంపకూడదు.
- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలి.
- ఈత రాని వారు నీటిలోకి దిగకూడదు.
- ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించకూడదు.
- వాహనాలపై నిలబడి ప్రయాణించకూడదు.
- క్రేన్లు, పడవలు, స్విమ్మర్ల విధులకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదు.
- విద్యుత్ వైర్లు, లైటింగ్ ఏర్పాట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలి.
- నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమశిక్షణ పాటించాలి.
- మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం, వాహనాలు నడపడం చేయకూడదు.
- తప్పిపోయిన పిల్లలు, వృద్ధులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమీప పోలీస్ సిబ్బందిని సంప్రదించాలి.

ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలని, తమ పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఎలాంటి వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అనుచిత పోస్టులను సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.
జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి
"గణేష్ ఉత్సవాలు భక్తి, శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలవాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకుందాం. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com